RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 50 పేజీలు - 08 శనివారం 17 జనవరి 2026

## కన్యాకుమారిలో రోడ్డు ప్రమాదం

- లక్సెట్టిపేటకు చెందిన దంపతుల దుర్మరణం




**తొలి అక్షరం/మంచిర్యాల,జనవరి16:** తమిళ నాడులోని కన్యాకుమారి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన దంపతులు మర ణించారు. అయ్యప్ప మాల ధరించిన వారు.. శబరి మలకు వెళ్లొస్తుండగా ఈ దారుణం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన పాలకుర్తి సత్యనారాయణ (63), రమాదేవి (59) జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నారు. ఇటీవల అయ్యప్ప మాల ధరించిన ఈ దంపతులు జనవరి 8వ తేదీన ఓ ప్రైవేటు సర్వీస్‌లో శబరిమల దర్శనానికి వెళ్లారు. జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి రోజున అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరిగి బయల్దేరారు. ఈ క్రమంలో కన్యాకుమారి సమీపంలో బైపాస్ రోడ్డులో బస్సును ఆపారు. అక్కడ సముద్ర స్నానం చేసుకుని దేవాలయాలు సందర్శించుకుని బస్సు దగ్గరకు వస్తుండగా వారికి ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కన్యాకుమారి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వైట్‌హైజ్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

- తనకు దక్కిన నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అందచేత



2లో

# అభివృద్ధి కోసమే నా ఆరాటం

● ఉమ్మడి జిల్లాకు యూనివర్సిటీ మంజూరు ● బాసర ఐఐటిలోన క్యాంపస్ ఏర్పాటు చేస్తాం ● నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు ● ఆదిలాబాద్ విమానాశ్రాయానికి ప్రధానితో శంకుస్థాపన ● పనుల కోసమే ప్రధాని మోడీతో భేటీ అవుతూనే ఉంటా ● తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టి తీరుతాం ● కెసిఆర్ అప్పులతో తెలంగాణ కుప్పయ్యింది ● అభివృద్ధి కోసం ఆశీర్వదించండి..మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆదరించండి ● నిర్మల్ బహిరంగ సభలో సిఎం రేవంత్ పిలుపు



**తొలి అక్షరం/నిర్మల్,జనవరి 16:** పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అంటూ.. జల్, జంగల్, జీమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారని అన్నారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా మిగతా2లో...



## భిజెపి అధ్యక్ష ఎన్నికకకు రంగం సిద్ధం

- 19న నామినేషన్..20 ఎన్నికల ప్రక్రియ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 16:** భారతీయ జనతా పార్టీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని భాజపా శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి జనవరి 19న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు భాజపా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. మిగతా2లో...

## నోట్ల కట్టల కేసులో జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

దర్యాప్తు చట్టబద్ధతపై సవాల్‌ను తిరస్కరించిన సుప్రీం



2లో



## వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

- నిధులు కేటాయించి పనులు ప్రారంభం
- విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి రాజన్న ఆలయం సందర్శన
- గత కెసిఆర్ ప్రభుత్వం వేములవాడను విస్మరించింది
- రాజన్న ఆలయ సందర్శనలో మంత్రి సీతక్క

**తొలి అక్షరం/వేములవాడ,జనవరి 16:** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి మిగతా2లో...

# ధరణి,భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్


- నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం
- మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి




**తొలి అక్షరం/వరంగల్,జనవరి 16:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు మిగతా2లో...

## బెంగాల్లో నేటి నుంచి మోడీ రెండ్రోజుల పర్యటన

- పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని



2లో

# మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

- ఎల్ అండి టి నుంచి టేకోవర్ లావాదేవీలు పూర్తి చేయండి
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఇద్దరేసి సభ్యులతో కమిటీ
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 16:** హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపర చడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై మిగతా2లో...




## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

- స్పీకర్‌కు మరో రెండు వారాల గడువు
- విచారణ సందర్భంగా సుప్రీం వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 16:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన పక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు మిగతా2లో...

## తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

- పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి జూపల్లి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 16:** తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ షో జరుగనుంది. తెలంగాణ పర్యాటక, సంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. మిగతా2లో...

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



2లో

# బెంగాల్లో నేటి నుంచి మోడీ రెండ్రోజుల పర్యటన

**తొలి అక్షరం/కోల్‌కతా,జనవరి 16:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీఈనెల 17,18 తేదీల్లో పశ్చిమబెంగాల్లో పర్యటించనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు రాజకీయ ర్యాలీల్లోనూ పాల్గొంటారు. ఎన్నికల జాబితా ఎస్ఐఆర్(ఃూఎఖీ) ప్రక్రియ, టీఎంసీ రాజకీయ కన్సెల్టెన్సీ ఐ-ప్యాక్ పై ఇటీవల జరిగిన ఈడీ దాడులతో బెంగాల్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది. మైనారిటీల ఆధిపత్యం ఉన్న మాల్దాలో ఈనెల 17న జరిగే బహిరంగ ర్యాలీలో మోదీ పాల్గొంటారు. సింగూర్‌లో జరిగే మరో ర్యాలీకి కూడా హాజరవుతారు. శనివారం సాయంత్రం మాల్దాకు ప్రధాని చేరుకుంటారని, తొలుత ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ తర్వాత సమీప గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే పబ్లిక్ ర్యాలీలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఆదివారం నాడు మరలా బెంగాల్ వచ్చి హుగ్లీలోని సింగూర్‌లో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని, ఆ వెంటనే పబ్లిక్ ర్యాలీకి హాజరవుతారని చెప్పారు. ఆ రాత్రి కోల్‌కతాలోనే బస చేస్తారా అనేది మాత్రం వెల్లడించలేదు. పీఐబీ ప్రకటన ప్రకారం.. ప్రధాని జనవరి 17వ తేదీ మధ్యాహ్నం 12:45 గంటలకు మాల్దా చేరుకుంటారు. హౌరా-గౌహతి మధ్య నడిచే తొలి వందేభారత్ స్లీపర్ ట్రైన్‌ను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారు. ఆదివారం నాడు హుగ్లీ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేస్తారు. ఎస్ఐఆర్ పేరుతో సాధారణ పౌరులను బీజేపీ, ఎన్నికల కమిషన్ వేధిస్తోందని.. దీనికి బ్యాలెట్ బాక్స్ వద్దే ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని అధికార టీఎంసీ కొద్దిరోజులుగా విమర్శలు గుప్పిస్తోంది. అయితే.. ఈ వాదనలను బీజేపీ తోసిపుచ్చుతోంది. అక్రమ వలసదారులు, రోహింగ్యాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఎస్ఐఆర్ తప్పనిసరని, గణనీయంగా తమ ఓటు బ్యాంకు కోల్పోతోందనే అక్కసుతోనే టీఎంసీ తప్పుడు ఆరోపణలను చేస్తోందని చెబుతోంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ నిర్ణయం ప్రకటించారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# అభివృద్ధి కోసమే నా ఆరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగిందని పరోక్షంగా కెసిఆర్ తీరుపై మండి పడ్డారు.. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబ దులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందన్నారు. పెట్టుబడుల కోసం మేం ప్రయత్ని స్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారని కెసిఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శ లు గుప్పించారు. భూసేకరణ కు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు వర్శిటీ లేదని.. ఈ ప్రాంతానికి వర్సిటీ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిం చారు. త్వరలో వర్సిటీ మంజూరు అవుతుందన్నారు. బాసర వర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నామని.. దానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదిలాబాద్ వర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తున్నామని.. ఉమ్మడి జిల్లా కు కావాల్సిన నిధులను బ్జడెట్ లో ప్రవేశ పెట్టుతామన్నారు.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాణహిత చేవెళ్ల పై నివేదిక తయారు చేస్తున్నామని.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతామని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కని ఓడి పట్టుతామన్నారు.. ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మోడీ నాకు చుట్టం కాదు దేశానికి ప్రధాని కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి కావాలి కాబట్టి మోడీని కలుస్తున్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వెర్నినా కలుస్తా. పైరవీలు లేవు, పర్సనల్ పనులు నాకు లేవని సీఎం స్పష్టం చేశారు.కేంద్రం వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది. ఆ ప్రభుత్వంలో ఇచ్చిన బియ్యం ఎవ్వరైనా తిన్నారా..? కాని మేము ఇచ్చే సన్న బియ్యం తింటున్నారు. నాడు పావలా వడ్డీ లేదు సున్నా వడ్డీ లేదు.. గుండు సున్నా మిగిల్చారు. వెయ్యికోట్ల భూమి మహిళలకు కేటాయించాం..రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి వల్ల క్రమక్రమంగా అభివృద్ధి చేసుకుందాం.. రాష్ట్ర ప్రజలు అండగా నిలవండి, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతా.. త్వరలో మున్సి పల్ ఎన్నికలు రాబోతున్నాయి? ప్రజా ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపించండి.. కేవలం ఎన్నికల అప్పుడే రాజకీయాలు, అభివృద్ధికి అందరం ఒకటే..‘ అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

సీతక్క తెలిపారు. రాజన్న అనుబంధ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని మంత్రి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మంత్రి మాట్లాడారు. వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, ఆచారాలతో ముడిపడి ఉంది. ఈనెల 18న మేడారంలో క్యాబినెట్ భేటీ జరుగుతుంది. 19న మేడారం ఆలయాన్ని సీఎం పునఃప్రారంభిస్తారు. పుష్కరాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీతక్క తెలిపారు. కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోందని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మేడారం సమ్మక్క - సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావించారు మంత్రి. సమ్మక్క - సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించుకుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేములవాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం.. వేములవాడకు భారీగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క - సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన



**తొలి అక్షరం/ఖమ్మం,జనవరి 16:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన వివరాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం మద్దులపల్లిలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు మంత్రి పొంగులేటి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. అదే రోజున పాలేరు నియోజకవర్గంలోనూ పర్యటిస్తారని మంత్రి పేర్కొన్నారు. మద్దులపల్లిలో జేఎన్టీయూ ఫౌండేషన్, నర్సింగ్ కాలేజ్, మున్నేరు - పాలేరు లింక్ కెనాల్, కూసుమంచిలో 100 పడకల ఆస్పత్రి, మార్కెట్ యార్డ్ ప్రారంభం సహా ఎన్నో కార్యక్రమాలను సీఎం ప్రారంభిస్తారని పొంగులేటి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రితో పాటు అదే సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొంటారని తెలిపారు. మొత్తం రూ.362 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పొంగులేటి వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశం కూడా ఇక్కడే జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సీఎం మాట్లాడతారని మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడే తాము ప్రజల్లో తిరగడం లేదని.. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటున్నామని పొంగులేటి స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలా ఎన్నికలప్పుడు బొమ్మ చూపెట్టే ప్రభుత్వం కాదని.. తమ సర్కార్ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసేదని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ హైదరాబాద్‌లో తప్ప బయట ఎక్కడా కేబినెట్ సమావేశం జరగలేదని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నెల 18న మొట్టమొదటిసారిగా మేడారంలో కేబినెట్ మీటింగ్ జరగనుందన్నారు. కాకతీయుల నాటి రాతి కట్టడాలను తమ ప్రభుత్వం మేడారంలో ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. ఆరోజు ఉదయం కొత్తగా ఏర్పాటుచేసిన రాతి కట్టడాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అన్నారు. కుంభమేళా కంటే అద్భుతంగా మేడారం జాతర ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. గడువు పూర్తయిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# వైట్‌హౌజ్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

**తొలి అక్షరం/వాషింగ్టన్,జనవరి 16:** వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మారియా కొరినా మచాడో గురువారం వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ని కలిశారు. ఈ సందర్భంగా తన నోబెల్ శాంతి బహుమతి పురస్కారాన్ని ట్రంప్ నకు అందజేశారు. సమావేశం అనంతరం ఈ విషయాన్ని మచాడో స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మచాడో మాట్లాడుతూ.. ’చరిత్రలో రెండు వందల ఏళ్ల తర్వాత, బొలివర్ వారసులు వాషింగ్టన్ వారసుడికి ఒక పతకాన్ని తిరిగి ఇస్తున్నా.. ఇది మన స్వేచ్ఛ పట్ల ఆయన ప్రత్యేక నిబద్ధతకు గుర్తింపుగా నా నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ నకు అందజేస్తున్నా’ అని వ్యాఖ్యానించారు. వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను ఇటీవల అమెరికా సైనిక దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మచాడోతో భేటీ అనంతరం ట్రంప్ స్పందిస్తూ.. ’మారియా కొరినా మచాడోను కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆమె ఎన్నో కష్టనష్టాలను ఎదిరించి నిలిచిన గొప్ప మహిళ, ఇన్నాళ్ళు ప్రపంచ శాంతి కోసం నేను చేసిన కృషిని గుర్తించి ఆమె తన నోబెల్ పురస్కారాన్ని నాకు బహుమతిగా ఇచ్చారు.. థ్యాంక్యూ మరియా.. అంటూ తన ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. గత ఏడాది అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని.. దానికి తాను పూర్తి అర్హుడని నానా హంగామా చేశారు. కానీ, నోబెల్ బహుమతి మాత్రం ట్రంప్‌నకు దక్కలేదు. 2025 లో నోబెల్ బహుమతి వెనుజువెలా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకి దక్కింది.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 16:** నోట్ల కట్టల కేసులో న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. తనను తొలగించాలని కోరుతూ వచ్చిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఆమోదించడంతోపాటు తనపై దర్యాప్తు కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానల్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించిన తీర్పును జనవరి 8న రిజర్వ్ చేసిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్‌సీ శర్మలతో కూడిన ధర్మాసనం నేడు వెలువరించింది.గతేడాది జస్టిస్ యశ్వంత్‌వర్మ దిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు తన అధికారిక నివాసంలో పెద్దఎత్తున నోట్లకట్టలు లభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది. అది ఇచ్చిన నివేదిక నేపథ్యంలో పదవి నుంచి వైదొలగాల్సిందిగా సుప్రీంకోర్టు సూచించింది. ఆయన దానికి అంగీకరించకపోవడంతో పార్లమెంటులో అభిశంసనకు ప్రయత్నాలు జరిగాయి. ఈ క్రమంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లిన జస్టిస్ వర్మకు అక్కడ మళ్లీ చుక్కెదురైంది.

# భిజెపి అధ్యక్ష ఎన్నికకకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

19వ తేదీ మధ్యాహ్నం 2-4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతామన్నారు. అదేరోజు సాయంత్రం 5-6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నిక అవసరమైతే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామన్నారు. ఈ ప్రక్రియంతా భాజపా ప్రధాన కార్యాలయంలో జరగనుంది. కాగా.. ఇటీవల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన 45 ఏళ్ల నితిన్ నబీన్ నే పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువనాయకత్వాన్ని తయారుచేసుకోవడడంలో భాగంగా నబీన్‌కు పార్టీ సారథ్య పగ్గాలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. బిహార్‌కు చెందిన నితిన్ నబీన్ సిన్హాను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ గుర్తింపు సాధించారు.

# ధరణి,భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

గాలిస్తున్నాయి. ధరణి- భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు. మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

# మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎంని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

# తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

(మొదటి పేజీ తరువాయి)

వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉండనున్నాయి.పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకున్నారు. అలాగే జనవరి 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్‌లో తొలి హాట్ ఎయిర్ బెలూన్ ఈవెంట్‌గా రికార్డు సృష్టిస్తోంది. పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి రంగురంగుల బెలూన్లు ఆకాశంలో కనువిందు చేయనున్నాయి.

# జైపాల్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 16:** దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. నెక్లెస్ రోడ్ లోని జైపాల్ సమాధి స్ఫూర్తి స్థల్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. రాష్ట్రానికి, దేశానికి జైపాల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, మాజీమంత్రి చిన్నారెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మురిసిన వంగర.. పులకించిన భక్తజనం

- వంగరలో భక్తిప్రపత్తుల 'రథ' చక్రం
- శతాబ్ది వేడుకగా కొత్తకొండ వీరభద్ర యాత్ర
- పీవీ ప్రభాకర్ రావు నేతృత్వంలో వైభవంగా ఉత్సవం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి16:** ఆధ్యాత్మికతకు అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే వంగర కొత్తకొండ వీరభద్ర స్వామి రథయాత్ర బుధవారం జనసంద్రాన్ని తలపించింది.భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు పూర్వీకుల కాలం నుండి వస్తున్న ఈ సంప్రదాయం, భక్తికి వారసత్వానికి వారధిగా నిలిచింది. పీవీ కుమారుడు పీవీ ప్రభాకర్ రావు, పీవీ శరత్ బాబు, పీవీ మదన్ మోహన్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు తదితర కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ యాత్ర అత్యంత వైభవంగా సాగింది. **ఆ మొక్కు. ఒక చరిత్రను మలుపు తిప్పింది: పీవీ ప్రభాకర్ రావు** రథయాత్రను ఉద్దేశించి పీవీ ప్రభాకర్ రావు ఉద్వేగభరితంగా మాట్లాడారు.ఆయన మాటల్లోనే.. ఈ రథయాత్ర కేవలం ఒక వేడుక కాదు, మా కుటుంబానికి దైవానికి ఉన్న అనుబంధం. మా నాయనమ్మ రత్నమ్మ పురుష సంతానం కోసం నెశ్ఘునెశీఎఝ వీరభద్ర స్వామికి మొక్కుకుని, నాన్నని (పీవీ నరసింహారావు) దత్తత తీసుకోవడం వల్లే ఈ వంశం నేడు ఇలా ఉందనేది మా ప్రగాఢ విశ్వాసం. ఆ కృతజ్ఞతతోనే 1925 ప్రాంతంలో ప్రారంభమైన ఈ సంప్రదాయాన్ని నాన్న తన చివరి శ్వాస వరకు గౌరవించారు.ఆయన దేశ ప్రధానిగా ఉన్నా సరే, వంగర రథయాత్ర విశేషాలను అడిగి తెలుసుకునేవారు. ఇప్పుడు ఆ పవిత్ర బాధ్యతను మోసే అవకాశం మాకు దక్కడం పూర్వజన్మ సుకృతం అని పీవీ ప్రభాకర్ రావు అన్నారు. **మురిసిన వంగర.. పులకించిన భక్తజనం:** వంగర నుండి కొత్తకొండ వరకు సాగిన ఈ శోభాయాత్రలో ఆధ్యాత్మిక హంగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. **సాంస్కృతిక వెల్లువ:** యాదవ సోదరుల శివశక్తి నృత్యాలు, డప్పు వాయిద్యాల హోరు మధ్య రథం కదిలింది. **మహిళల కోలాటం:** రంగురంగుల దుస్తుల్లో మహిళలు ప్రదర్శించిన కోలాటం భక్తులను కట్టిపడేసింది. **నైవేద్యాల సమర్పణ:** గ్రామస్తులు ఇంటింటా బెల్లం, బియ్యంతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు, పీవీ మనోహర్ రావుల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో దాదాపు 2వేల మంది భక్తులు పాల్గొన్నారు. పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో స్థానిక ప్రముఖులు మొండయ్య, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.వందేళ్ల నాటి ఈ చరిత్రను నేటి తరం యువతకు పరిచయం చేస్తూ, వంగర గ్రామ ఐక్యతను చాటిచెప్పడమే ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజాస్వామ్య విలువలకు నిలువుటద్దం జైపాల్ రెడ్డి

- ఆయన ఆశయ సాధనే మన లక్ష్యం
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి
- ఘనంగా దివంగత కేంద్ర మాజీ మంత్రి 84వ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి16:** ప్రజాస్వామ్య విలువలకు నిలువుటద్దం జైపాల్ రెడ్డి అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి పార్లమెంటరీ విలువల పరిరక్షణలో రాజీపడని పోరాటం చేసి,ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో చెరపలేని ముద్ర వేసిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 84వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి కి ఘన నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన అనంతరం చల్లా నరసింహా రెడ్డి మీడియాతో మాట్లాడారు. **నిష్కళంక రాజకీయ యోధుడు:** జైపాల్ రెడ్డి కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు,ఒక గొప్ప సిద్ధాంత కర్త.మచ్చలేని రాజకీయ ప్రస్థానంతో ఐదు దశాబ్దాల పాటు ప్రజాసేవలో కొనసాగిన ఆయన నేటి యువ రాజకీయ నాయకులకు మార్గదర్శి అని పేర్కొన్నారు. **తెలంగాణ గొంతుక:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో జైపాల్ రెడ్డి పోషించిన వ్యూహాత్మక పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతును బలంగా వినిపించి, బిల్లు ఆమోదంలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. **మేధో సంపన్నత:** క్లిష్టమైన విషయాలను సైతం తన వాగ్ధాటితో సరళంగా వివరించగల మేధావి అని, ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయని వివరించారు. **విలువలే ఆస్తి:** పదవుల కోసం పాకులాడకుండా, విలువలతో కూడిన రాజకీయాలు చేసిన జైపాల్ రెడ్డి ఆశయాలను కాపాడడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని చల్లా నరసింహా రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జైపాల్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.

# పేద కుటుంబానికి ఆసరా 'లిటిల్ సోల్జర్స్' మానవతా దృక్పథం

- నకిరేకల్ 'లిటిల్ సోల్జర్స్' మానవతా పరిమళం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి16:** ప్రమాదంలో చిక్కుకుని మంచానికే పరిమితమైన ఓ నిరుపేద బాలుడి పట్ల 'లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్' సభ్యులు మానవత్వం చాటుకున్నారు. కోదాడ మండలం నల్లబండగూడెంకు చెందిన గోపి(13) మూడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కనీసం కదలలేని స్థితిలో ఉన్నాడు. ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించలేక ఆ కుటుంబం పడుతున్న ఆర్తిని చూసి చలించిన ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి రూ.15వేల రూ.200 రూపాల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్,రమావత్ సక్రూ,సుధాకర్ పాల్గొని బాధితుడికి ధైర్యం చెప్పారు.తమ కష్టకాలంలో మానవత్వంతో ఆదుకున్న సభ్యులకు ఆ కుటుంబం కన్నీటితో కృతజ్ఞతలు తెలిపింది.

# క్రీడా మైదానంలో కదిలిన నాయకత్వ శక్తి... నెల్లికుదురులో యువత విజృంభణ

- మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘన ముగింపు
- జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహణపై స్పష్టమైన సంకల్పం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 16:** నెల్లికుదురు మండల కేంద్రం క్రీడాభిమానుల హర్షధ్వానాలతో మార్మోగింది. నెల్లికుదురు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యదళ్ళ యాదవ రెడ్డి ముఖ్య అతిథిగా, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్ బాబు విశిష్ట అతిథిగా హాజరై యువ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించారు.ఫైనల్ మ్యాచ్‌ను టౌన్ సర్పంచ్ పులి వెంకన్న, హెచ్ అలివేల, ఆకుతోట సతీష్, బాలాజీ నాయక్, మద్ది రాజేష్, వరిపెల్లి పూర్ణచందర్, ఉప సర్పంచ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎస్సై రమేష్ బాబుతో కలిసి ఆసక్తిగా వీక్షించారు. మైదానంలో ప్రతి బంతికి, ప్రతి పరుగుకు ఉప్పొంగిన ఉత్సాహం క్రీడా సంబరాలకు అద్దం పట్టింది.ఈ సందర్భంగా యదళ్ళ యాదవ రెడ్డి మాట్లాడుతూ, క్రికెట్ అనేది కేవలం ఆట మాత్రమే కాదని, ఇది యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందించే మహత్తర పాఠశాల అని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి యువత, ప్రజాప్రతినిధులు, మేధావులను భాగస్వాములుగా చేసుకుని వచ్చే ఏడాది నెల్లికుదురులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలనే దృఢ సంకల్పాన్ని వేదికపై వెల్లడించారు.గెలుపు--ఓటములు సహజమని, ఓడినప్పుడు నిరాశకు లోనుకాకుండా, గెలిచినప్పుడు అహంకారం దరిచేరనివ్వకుండా ముందుకు సాగడమే నిజమైన విజేతల లక్షణమని యువతకు హితవు పలికారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు యువతను ఆరోగ్యకరమైన జీవనశైలికి అలవాటు చేసి, సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేస్తాయని అన్నారు.టోర్నమెంట్‌లో రత్తిరాంతండ జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకోగా, నెల్లికుదురు ద్వితీయ, రామన్నగూడెం తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేత జట్లకు యదళ్ళ యాదవ రెడ్డి, ఎస్సై రమేష్ బాబు మరియు కాంగ్రెస్ నాయకులు నగదు ప్రోత్సాహకాలు అందజేసి ఘనంగా అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నెల్లికుదురు క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు అతిథులు ప్రత్యేక ప్రశంసలు తెలియజేశారు.

## ప్రజల బాధను వార్తగా మార్చిన హృదయం నేడు మౌనమైంది మద్దెల శ్రీనన్న

నెల్లికుదురు మండలానికి తీరని లోటు

నిజాయితీ కలం మౌనమైంది.. ప్రజల గొంతు నిశ్శబ్దమైంది



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 16:** నెల్లికుదురు మండలంలో ఇంగ్లీష్ పత్రికలకు స్థానిక సమస్యలు, ప్రజల గళాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ప్రముఖ జర్నలిస్ట్ మద్దెల శ్రీనన్న అకాల మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మండల స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియా వరకు వార్తల విశ్వసనీయతను పెంచిన అరుదైన పాత్రికేయుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నిజం, న్యాయం, బాధ్యత అనే మూలసూత్రాలతో జర్నలిజాన్ని ప్రజాసేవగా మలిచిన ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి.మద్దెల శ్రీనన్న స్వగ్రామం నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరిలో ఈరోజు అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన అకాల వియోగం జర్నలిస్టు లోకానికి తీరని లోటుగా మిగిలిందని సహచరులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల గొంతుకగా... ప్రభుత్వానికి వారధిగా 3టి టీవీ

- 3టి టీవీ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే వారధిగా 3టి టీవీ నిలుస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.షాద్‌నగర్ నియోజకవర్గ 3టి టీవీ రిపోర్టర్ వానరసి జగన్ ఆధ్వర్యంలో రూపొందించిన 3టీ టీవీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తన షాద్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో 3టి టీవీ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మీడియా ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తోందని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల స్వరాన్ని వెలుగులోకి తీసుకురావడంలో త్రీటి టీవీ ముందుండటం ఆనందకరమని తెలిపారు. ప్రజల గొంతుకగా నిలిచి, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న 3టి టీవీ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.3టి టీవీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల నమ్మకంతో ముందుకు సాగుతూ నిస్పక్షపాతమైన వార్తలతో ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

**తొలి అక్షరం/మాడుగులపల్లి/ జనవరి 16:** మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో వార్త నూతనంగా-2026 ప్రచురించిన క్యాలెండర్ ను స్థానిక తహసీల్దార్ సరోజపావని శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక వారిదిగా పని చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి మీడియా పాత్ర కీలకమని కొనియాడారు. నూతన సంవత్సరంలో ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదయ్య, ఆర్ఐ లు, సత్యనారాయణ, శ్యామ్, జిపిఓ లు, రామారావు, ప్రశాంత్, రవికుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవత దృక్పథంతో ముందుకు వచ్చిన మాజీ జెడ్పీటీసి తాండ్ర విశాల



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** వెలి జర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కప్పేరి సత్తయ్య చికిత్స పొందుతూ మృతి చెందిన సమాచారాన్ని అందుకున్న వెంటనే కేశంపేట్ మాజీ జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తక్షణ సాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఫోన్ పై ద్వారా పంపించడం జరిగింది. మృతుడి భార్య జంగమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన సామాజిక సేవతో స్పందించి సహకారం అందించడంలో ముందుండే వ్యక్తి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అని పరి సేవలను ప్రశంసించారు.

## రంగుల రథం.. మహిళల శ్రమకు నిలువెత్తు నిదర్శనం

**పల్లె సంస్కృతికి ప్రాణం పోసిన మహిళల కళా సృష్టి**

**సాంప్రదాయానికి సృజనాత్మకతను జోడించిన అద్భుత ముగ్గు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 16:** నల్లగొండ జిల్లాలోని తమ్మెర బండపాలెం గ్రామంలో పది మంది మహిళలు కలసి కష్టపడి వేసిన రథం ముగ్గు పల్లె పండుగకు అపూర్వమైన కళాత్మక శోభను అందించింది.వేకువజామునే రంగులు చేతబట్టి ప్రారంభమైన ఈ కళా ప్రయాణం, గంటల తరబడి సాగిన శ్రమతో ఒక అద్భుత రూపాన్ని దాల్చింది.రంగుల సమ్మేళనం, నాజూకైన గీతలతో తీర్చిదిద్దిన రథం ముగ్గు చూసిన ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేస్తోంది.సాంప్రదాయ పల్లె కళకు సృజనాత్మకతను జోడిస్తూ మహిళలు చూపిన ప్రతిభ గ్రామానికి గర్వకారణంగా మారింది.ఐక్యత, అంకితభావం, కష్టపడి పనిచేసే మనసుల సమ్మేళనంగా ఈ ముగ్గు నిలిచింది.పండుగ వాతావరణంలో ఈ కళ గ్రామ వీధులను కళాక్షేత్రాలుగా మార్చి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.పల్లె సంస్కృతి, మహిళల శక్తిని చాటి చెప్పే ఈ రథం ముగ్గు తమ్మెర బండపాలెం గ్రామానికి చిరస్థాయిగా గుర్తుండిపోయే ఘట్టంగా మారింది.

## వివిధ గ్రామాల సర్పంచ్లను సన్మానించిన నిర్నేముల గౌడ యువజన సంఘం సభ్యులు






**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 16:**రామన్నపేట మండలం బోగారం, లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాల సర్పంచ్ గా ఎన్నికైన కునూరు సాయి గౌడ్, పులి పలుపుల, సునీత వీరస్వా మి గౌడ్ భద్దెం యాదమ్మ యాదగిరి గౌడ్ కి నీర్నేముల గౌడ యువజన సంఘం తరపునఘనంగా సన్మానించి వారికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగిందినీర్నే ముల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు సుర్వి బాలరాజు గౌడ్, సుర్వి శ్రీనివాస్ గౌడ్ శివ గౌడ్ ,నరేష్ గౌడ్ ,సురేష్ గౌడ్, సతీష్ గౌడ్, గణేష్ గౌడ్, నవీన్ గౌడ్, నవీన్ గౌడ్, రాకేష్ గౌడ్, మత్స్యగిరి గౌడ్, కాటం గౌడ్, మహేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ జనవరి:16:** మాడుగులపల్లి మండలం గ్రామానికి చెందిన బొబ్బిలి లింగయ్య కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. బాధితుడు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నుండి 24,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడం జరిగింది. మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గంధ్రవారిగూడెం మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడికి చెక్కు పంపిణి చేయడం జరిగింది. సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆపదలో ఉన్న వారికి సహాయ నిధి ఆర్థిక కుటుంబాలకు ఎంతో ఆసరవుతుందని అన్నారు. ఇబ్బందులతో వైద్యం చేసుకోలేని నిరుపేదలకు ఈ నిధి ఎంతో భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుండెబోయిన నాగలక్ష్మి, నాగరాజు, వార్డ్ మెంబర్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నైనాల గ్రామంలో దేవుని గుట్టపై స్వయంభూ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవోపేతం

- సంక్రాంతి శుభసందర్భంగా భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం
- గ్రామ ఐక్యతకు ప్రతీకగా క్రీడా-సాంస్కృతిక ఉత్సవాలు
- భక్తి, సంప్రదాయం, యువత ఉత్సాహం కలిసిన మహోత్సవం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 16:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నైనాల గ్రామంలో దేవుని గుట్టపై స్వయంభూ వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం బుధవారం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని కొండపల్లి ప్రకాష్ రావు--భారతీదేవి గార్ల ఆధ్వర్యంలో, వేదపండితులు కళ్లకుంట్ల శ్రీనివాసాచార్యులు మరియు నిఖిల్ కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కళ్యాణ కర్తలుగా మామిండ్లపల్లి నర్సింహాచారి--శోభ దంపతులు, గ్రామ సర్పంచ్ యాసం సంధ్య--రమేష్ దంపతులు సేవలందించగా, గ్రామమంతా భక్తి వాతావరణంతో పరవశించింది. ఈ సందర్భంగా సూపర్ టైగర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన షటిల్ పోటీలను సర్పంచ్ యాసం సంధ్య--రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, వార్డ్ సభ్యులు ఆకుల యాకయ్య, గిరిశెట్టి అరుణ రమేష్, శివార్ల ఏలేంద్ర కొమురయ్య, యాసం వెంకటేశ్వర్లు, బొడ్డు విజయ్ కుమార్, ఆకుల వెంకటేష్, ఆకుల జ్యోతి మల్లేష్, ఏర్పుల శృతి సరేష్, నారబోయిన రమ గుట్టయ్యలతో పాటు గ్రామస్తులు, మహిళలు, యువకులు, క్రీడా నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను ఘనంగా విజయవంతం చేశారు. భక్తి--సాంస్కృతిక--క్రీడా కార్యక్రమాల సమ్మేళనంగా నైనాల గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

- యువత ప్రతిభ వెలికి తీసేందుకు గొప్ప వేదిక
- మొదటి విజేత కదిర్ XI జట్టుకు రూ.25,000 నగదు బహుమతి
- రన్నర్ గల్లీ టీమ్‌కు రూ.15,000 నగదు బహుమతి
- విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16 :** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని స్టేడియంలో ఎమ్మెల్యే సహకారంతో నిర్వహించిన మున్సిపాలిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ముగిసింది. మొత్తం 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో కదిర్ XI జట్టు విజేతగా, గల్లీ టీమ్ రన్నరప్‌గా నిలిచాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజేత కదిర్ XI జట్టుకు రూ.25,000 నగదు బహుమతి, రన్నరప్ గల్లీ టీమ్‌కు రూ.15,000 నగదు బహుమతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో గుర్తింపు తెచ్చేలా యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో క్రీడా రంగ అభివృద్ధికి తన సహకారం ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ...తమకు ఇంత పెద్ద స్థాయిలో వేదిక కల్పించి ప్రోత్సహించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ టోర్నమెంట్‌ను కబీర్, రవితేజ (చిన్న), మతిన్, శివ, మహ్మద్ సమర్థవంతంగా నిర్వహించారని, యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ స్పాన్సర్స్ తిరుపతి రెడ్డి, విశ్వంఅప్ప,బాస్వామ్ అప్ప,ఖదీర్, చందు, శ్రీశైలం గౌడ్, ఇబ్రహీం, విజయ్, అప్పి, ప్రవీణ్,బాచేల్ నరేష్,దాకామ్ మనిషి, మంగ మధు, రాజేందర్, అందె మోహన్,జమ్రుత్ ఖాన్, కాంట్రాక్టర్ సిద్దార్థ్ క్రికెట్ టోర్నమెంట్ కి సహకరించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ ఇనుగుర్తి ఎస్సై కరుణాకర్ 'సింగం' మార్క్

- తుపాకీ తూటా కంటే పదునైన పలకరింపు..
- లాఠీ దెబ్బ కంటే శక్తివంతమైన భరోసా: ఇదే కరుణాకర్ స్టైల్.
- కబడ్డీ కోర్టులో క్రీడాకారుడిగా.. కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా:
- మండలంలో మారుతున్న పోలీసు ముఖచిత్రం.
- నేరగాళ్లకు 'డెడ్ ఎండ్'.. సామాన్యులకు 'ఓపెన్ గేట్':

**ఇనుగుర్తి పోలీస్ బాస్ సరికొత్త రికార్డు!**






**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 16:** పోలీసు అంటే శిక్షించేవాడు కాదు.. రక్షించేవాడు అని నిరూపిస్తున్నాడు ఇనుగుర్తి ఎస్సై కరుణాకర్. సాధారణంగా ఖాకీ యూనిఫాం కనిపిస్తేనే గజగజలాడే సామాన్యుడు, నేడు అదే ఖాకీని చూసి చిరునవ్వుతో పలకరిస్తున్నాడు. బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే ఇనుగుర్తి మండలం రూపురేఖలను మార్చేసి, 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే పేపర్లలో రాసుకునే పదం కాదు.. ప్రజల గుండెల్లో గూడు కట్టుకునే నమ్మకం అని చాటిచెప్పాడు.**మైదానంలో దూకుడే.. సమాజంలో మార్పే!** సంక్రాంతి పండుగ వేళ ఊరూరా కబడ్డీ పోటీల సందడి నెలకొంటే, ఎస్సై కరుణాకర్ ఒక సామాన్యుడిలా మైదానంలో వాలిపోయాడు. ఖరీదైన అధికారాన్ని స్టేషన్‌లోనే వదిలేసి, యువతతో కలిసి మమేకమయ్యాడు. "ఆటల్లో ఓడినా గెలిచినా స్ఫూర్తి ముఖ్యం.. కానీ జీవితంలో వ్యసనాల బారిన పడితే గెలిచే అవకాశమే ఉండదు" అంటూ ఆయన ఇచ్చే స్పీచ్‌లకు యువత ఫిదా అవుతోంది. కేవలం శాంతిభద్రతలనే కాకుండా, యువత భవిష్యత్తును కూడా తీర్చిదిద్దే గురువులా ఆయన వ్యవహరిస్తున్న తీరు ఇనుగుర్తిలో హాట్ టాపిక్‌గా మారింది.**భయం పోయింది.. భరోసా వచ్చింది!**పోలీస్ స్టేషన్ అంటే ఒకప్పుడు వెన్నులో వణుకు పుట్టేది. కానీ కరుణాకర్ రాకతో ఆ పరిస్థితి తలకిందులైంది. బాధితులకు తక్షణ న్యాయం, అపరిచిత వ్యక్తులపై నిశిత నిఘా, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం.. ఇవన్నీ ఒకవైపు సాగుతుండగానే, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడం ఆయనకే సాధ్యమైంది. నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూనే, అమాయకులకు ఆపద్బాంధవుడిలా నిలుస్తున్నాడు.కరుణాకర్ పనితీరు ఉంది. లాఠీకి కేవలం కఠినత్వమే కాదు, కరుణ కూడా ఉంటుందని ఆయన నిరూపించాడు. చిన్నపాటి గొడవలను పంచాయతీల దాకా పోకుండా, పోలీస్ స్టేషన్లో సామరస్యంగా పరిష్కరిస్తూ గ్రామాల్లో చిచ్చు ఆర్పే అగ్నిమాపక యంత్రంలా పనిచేస్తున్నాడు. తోటి పోలీస్ అధికారులకు ఆయన ఒక 'రోల్ మోడల్'.

## లింగారెడ్డిగూడాలో ప్రీమియర్ లీగ్ ఉత్సాహం

- విజేతలుగా సన్‌రైజర్స్ హైదరాబాద్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** లింగారెడ్డిగూడా గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు విజేతగా నిలవగా, డెక్కన్ చార్జర్స్ జట్టు రన్నర్‌అప్‌గా నిలిచింది.విజేతలు మరియు రన్నర్‌అప్ జట్లకు నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి,ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎషె ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ పాల్గొని క్రీడాకారులకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణించడం అభినందనీయమని, ఇలాంటి క్రీడా పోటీలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.గ్రామస్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేవునిపల్లిలో 3 రోజుల పాటు శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

- ఉప్పరిగడ్డ చందు నాయక్‌కు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికిన దేవునిపల్లి సర్పంచ్ కురువ లలిత మల్లేష్

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఈ నెల 19 నుండి 21 వరకు మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని, కుటుంబ సమేతంగా హాజరు కావాలని ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్ కు ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కురువ లలిత మల్లేష్ మాట్లాడుతూ.... గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా మరింత భక్తి వైభవాలతో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకొని అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.ఈ మూడు రోజులూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించే విధంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్పష్టం చేశారు.



# చౌరస్తాలో అగ్ని ప్రమాదం





## తృటిలో తప్పిన పెను ప్రమాదం

## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణపై ప్రజల ఆగ్రహం

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో గురువారం ఒక్కసారిగా అగ్ని ప్రమాదం సంఘటన ప్రజలను వాహనదారులను భయాందోళనకు గురిచేసింది.నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రమాదం జరిగిన సమయంలో వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు.గత కొన్ని రోజులుగా సామాజికవేత్త ఎన్. రామా షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ చేపట్టాలంటూ వినూత్న నిరసనలు చేపడుతున్నారు. ఫ్లెక్స్ కార్డులతో ర్యాలీలు నిర్వహిస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనువిప్పు కలిగించేలా తన వంతు ప్రయత్నం కొనసాగిస్తున్నారు.ఆయన నిరసనకు స్థానికులు మద్దతుగా పలుకుతూ...అధికారులకు, కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేశారు. అంతే కాకుండా తీర్థయాత్రలకు వెళ్లే భక్తుల దృష్టిని ఆకర్షించేలా షాద్‌నగర్ చౌరస్తా విస్తరించాలి .మహో ప్రభూ అంటూ నిరసనలు వ్యక్తం చేశారు.గతంలో ఈ చౌరస్తాలో జరిగిన అనేక రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలను గుర్తు చేస్తూ, ఇకపై అలాంటి దుర్ఘటనలు జరగకుండా రోడ్డు భద్రత దృష్ట్యా చౌరస్తా విస్తరణ తప్పనిసరి అని ఆయన డిమాండ్ చేశారు.ఈ క్రమంలో అర్ధనగ్న నిరసనకు దిగిన సమయంలో పోలీసులు జోక్యం చేసుకుని నిరసనను భగ్నం చేసినట్లు ఎన్. రాము ఆరోపించారు.ఇదిలా ఉండగా, గురువారం మాయావతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చౌరస్తాలో కార్యకర్తలు భారీ బ్యానర్ ఏర్పాటు చేశారు. చౌరస్తా ర్యాలీలో భాగంగా బాణాసంచాలు పేల్చిన... కొద్ది సమయానికే బ్యానర్ వద్ద ఒక్కసారిగా మంటలు ఎగసి పడ్డాయి. ఆ ప్రాంత ప్రజలు వాహన దారులు మంటలు చెలరేగడం చూసిన వాహనదారులు, స్థానికులు ఉలిక్కిపడ్డారు.ప్రమాదం జరిగిన సమయంలో అధిక వాహనాలు లేకపోవడంతో ప్రాణనష్టం జరగకపోవడం ఊపిరి పీల్చు కున్నారు.అయినా ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు పట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చౌరస్తా విస్తరణ చేపట్టకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, అన్ని రాజకీయ పార్టీలు కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి చౌరస్తా విస్తరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అగ్ని ప్రమాదం రూపంలో మరోసారి హెచ్చరిక వచ్చినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ప్రమాదాలు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా చౌరస్తాలో ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా విచ్చలవిడిగా బ్యానర్లు ఏర్పాటు చేయడం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణమని అంటున్నారు.ఇప్పటికైనా చౌరస్తాలో బ్యానర్ ఏర్పాట్లను పూర్తిగా నిషేధించి, రవాణా భద్రతకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి భారీగా డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ ఇక ఆలస్యం కాకూడదని, ఇది కేవలం అభివృద్ధి అంశం ఒక్కటే కాదని,ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశమని , నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జహంగీర్ పీర్ దర్గాలో సందల్ (గంధం) ఉత్సవాలు

### సందల్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### బాబర్ అలీ ఖాన్,చెంది తిరుపతి రెడ్డి, కొమ్ము కృష్ణ, ఆగిరి రవికుమార్

### రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ

### పటిష్టమైన పోలీస్ బందబస్తు మధ్య కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలు

### పర్యవేక్షిస్తున్న డిసిపి శిరీష,ఏసీపి లక్ష్మీనారాయణ,కొత్తూరు సీఐ నరసయ్య







**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామ పరిధిలోని జహంగీర్ పీర్ దర్గాలో మూడు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం సందల్ (గంధం) కార్యక్రమం నిర్వహించారు. గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు ప్రారంభమైన గంధం కార్యక్రమాన్ని దర్గాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సందల్ (గంధం) కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మా వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చందు తిరుపతి రెడ్డి, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఆగిరు రవికుమార్, లింగారెడ్డి గూడా ఉపసర్పంచ్ అశోక్, ఖాదర్ మరియు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ పాల్గొన్నారు ప్రతి సంవత్సరం జరిగే ఈ గంధం ఉత్సవాలలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి ముస్లింలు విచ్చేసి ఈ గంధం ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం నేటి సాయంత్రం నుండి ప్రారంభమై శుక్రవారం ఉదయం వరకు వివిధ కార్యక్రమాలతో ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో జనం రావడం విశేషం అయితే ఈ సందల్ కార్యక్రమానికి ముందు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ గంధం కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఉర్సు కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అలాగే దర్గాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వచ్చే వాహనాలను నియంత్రించడానికి ఎక్కడికక్కడ పార్కింగ్ సౌకర్యాలను మెరుపు పరచాలని సూచించారు. ముఖ్యంగా ఈ రోడ్డు గుండా భారీ వాహనాలను అనుమతించరాదని ఆదేశించారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉర్సు ఉత్సవ కార్యక్రమాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పట్టిష్టమైన బంధబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులకు ఎక్కడికక్కడ సూచనలు చేస్తూ షాద్నగర్ డిసిపి శిరీష, ఏసిపి లక్ష్మీనారాయణ, మరియు కొత్తూరు సీఐ నర్సయ్య, జేపీ దర్గా సూపరిండెంట్ ఎండి సత్తార్ పర్యవేక్షిస్తున్నారు.

## యుపిఎల్ సీజన్ 2 విజేతలకు బహుమతులు అందించిన కోళ్ల రామకృష్ణ సర్పంచ్ ఉత్త టూర్



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 16:** ఉత్త టూర్ గ్రామంలో సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగినవి ఫాస్ట్ బహుమతి ఉయ్యాల రాకేష్ సెకండ్ బహుమతి మంద చంటి ఫస్ట్ ప్రైస్ సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు కోళ్ల రామకృష్ణ సెకండ్ బహుమతి ఉప సర్పంచ్ జెట్టి కృష్ణ ఆర్గనైజేషన్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతుల మచ్చ గిరి మేడి బుగ్గ రాములు గడ్డమీద రాంబాబు బైరబోయిన గోపాలకృష్ణ జెట్టి రాఘవేంద్రను బహుమతులు అందించిన అనంతరం సన్మానించినారు క్రికెట్ ఆడిన ప్రతి ఒక్క ప్లేయర్కు సర్పంచ్ రామకృష్ణ ధన్యవాదాలు తెలిపినారు

## సర్పంచ్ గర్దాస్ విక్రమ్‌ని సన్మానించిన సహచర విద్యార్థులు





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 16:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంగ్రామసర్పంచ్‌గా అత్యధిక మెజారిటీ తో గెలిచిన గర్దాస్ విక్రమ్‌ని కలిసి తమతో చదివిన విద్యార్థి గ్రామ సర్పంచ్ కావడంతో పండగ శుభాకాంక్షలు తెలియచేసి, సన్మానించిన తనతోపాటు చదువుకున్న విద్యార్థులు.

## సంక్రాంతి పండుగ సందర్బంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన కొత్త కాలనీ యూత్ అసోసియేషన్







**తొలి అక్షరం/జనగామ జిల్లా జనవరి 16:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దేవరుప్పుల మండలకేంద్రంలోని కొత్త వాడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలకు మహిళలు,యువతులు,చిన్నారులు హాజరై ముగ్గులు వేశారు.ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు ఉప్పుల అనిల్ కుమార్, వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్,గోడిశాల శ్రీనివాస్. కొత్త కాలనీ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పత్తేపురపు శేఖర్ ,ఉప్పుల అంజయ్య , ఉప్పుల బాబు, ఉప్పుల సైదులు, చింత బిక్షమయ్య, చింత చంద్రయ్య, ఉప్పుల విజయ్, చింత యాదగిరి, గాదరి కొండయ్య.ఉప్పుల ముత్తయ్య ఎర్ర మల్లయ్య., చింత నరేష్,చింత, రాజు ఇటుకల విజయ్, గాదరి బాబు,ఉప్పుల శివ సాయి, గ్రామ నాయకులు, యువజన నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## 57 ఏళ్ల వయసులోనూ మైదానంలో మెరుపులు..: యువతకు స్ఫూర్తిగా ఖాజా పాషా



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** క్రీడలకు వయస్సు అడ్డుకాదని నిరూపిస్తున్న వ్యక్తి లింగారెడ్డిగూడా గ్రామానికి చెందిన ఖాజా పాషా. సుమారు 57 సంవత్సరాల వయస్సులోనూ క్రికెట్ మైదానంలో అడుగుపెట్టి యువ క్రీడాకారులతో సమానంగా పోటీ పడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆటపై అంకితభావంతో ఇప్పటికీ క్రికెట్‌ను తన జీవితంలో విడదీయరాని భాగంగా కొనసాగిస్తున్నారు.ఫాస్ట్ బౌలర్‌గా తన ప్రత్యేక శైలితో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బందిపెడుతూ కీలక వికెట్లు సాధించడం ఖాజా పాషాకు అలవాటు. వయసు పెరిగినా వేగం, లైన్–లెంగ్త్‌లో ఏమాత్రం తగ్గుదల లేకుండా బౌలింగ్ చేయడం యువతను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంతేకాకుండా అవసరమైన సమయంలో బ్యాట్స్‌మన్‌గా కూడా జట్టుకు విలువైన పరుగులు అందిస్తూ ఆల్‌రౌండర్‌గా తన సత్తా చాటుతున్నారు.ఇటీవల లింగారెడ్డిగూడాలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఖాజా పాషా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన బౌలింగ్‌తో టోర్నమెంట్‌లో 'బెస్ట్ బౌలర్' అవార్డు దక్కించుకుని మరోసారి తన ప్రతిభను రుజువు చేశారు. ఈ విజయాన్ని చూసిన గ్రామస్థులు, క్రీడాభిమానులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు.ఖాజా పాషా ఆటతీరు యువతకు కేవలం క్రీడా నైపుణ్యమే కాకుండా ఆరోగ్య పరిరక్షణ, క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చాటి చెబుతోంది. రోజువారీ వ్యాయామం, సరైన ఆహారం, క్రీడలపై నిబద్ధత ఉంటే వయసుతో సంబంధం లేకుండా విజయాలు సాధించవచ్చని ఆయన జీవితం ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలన్న సంకల్పంతో యువ క్రీడాకారులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్న ఖాజా పాషా, భవిష్యత్తులోనూ ఇలాంటి టోర్నమెంట్‌లలో పాల్గొని మరెన్నో విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. క్రీడాభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయన ప్రయాణం యువతకు నిజమైన స్ఫూర్తిగా నిలుస్తోంది.

## ఎలికట్టలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### • 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహణ • విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన గ్రామ సర్పంచ్ వాకిటి నవ కిరణ్ నరసింహ





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 16:** ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ వార్షికోత్సవ ముగ్గుల పోటీలు ఘనంగా ముగిశాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి ఫరూఖ్‌నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మహిళా అధ్యక్షురాలు నాగమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ బుడ్డ నవ కిరణి నరసింహ చేతుల మీదుగా విజేతలకు మొదటి ,సుమతి , ద్వితీయ ,శృతి, తృతీయ ,అంబటి సువర్ణ కు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 71 మంది మహిళా పోటీదారులకు ఎక్స్‌ఆర్మీ శేరి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ .. మహిళలు సంప్రదాయ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని,సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఇలాంటి పోటీలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ ఆజం చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్ అభినవ్, వార్డు సభ్యులు గడ్డమీద శ్రీను, గోనెల రాము, గుల్లే ప్రమీల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డితో పాటు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు, భగత్‌సింగ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చెట్లను ఢీకొన్న వేగం.. చిగురుటాకుల వయసులోనే ఆగిపోయిన ప్రాణం

- అన్నారం-ఇనుగుర్తి రహదారిపై ఘోర ప్రమాదం
- మేతరాజుపల్లి శివారులో యువకుడి అకాల మృతి





**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 16:** ఇనుగుర్తి మండల గ్రామానికి యువకులు అన్నారం నుంచి ఇనుగుర్తికి వస్తున్న ప్రధాన రహదారిపై మేతరాజుపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంతో దూసుకొచ్చిన వాహనం అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న చెట్టుకు బలంగా ఢీకొనడంతో ప్రమాదం తీవ్ర రూపం దాల్చింది. ఈ ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని లిసంగెం శివ (24)లిగా పోలీసులు గుర్తించారు. ఆయన తండ్రి సంగెం జంపయ్య, తల్లి సంగెం గీత. ఇంకా జీవితం మొదలవకముందే ముగిసిన శివ జీవితం కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న కుమ్మరి వంశానికి చెందిన శివ, మహేందర్లలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై కర్ణాకర్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను సమన్వయం చేశారు. గాయపడిన వ్యక్తిని 108 అత్యవసర వాహనం ద్వారా వెంటనే మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్కు తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సాంస్కృతిక పోటీల వల్ల మహిళల్లోని సృజనాత్మకతకు తోడ్పడతాయి

- పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 15:** సంస్కృతిక పోటీల వల్ల మహిళల్లోని సృజనాత్మకతకు తోడ్పడుతాయని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 20వ వార్డు పరిధిలోని పత్తిపాక, మందుల బజార్, వినాయక తండా, మంగల్ కాలనీ పరిధిలో గురువారం ఘనంగా ముగ్గుల పోటీలను రామరాజు యాకన్న నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్ హెచ్ ఓ గట్ల మహేందర్ రెడ్డిని కార్యక్రమం నిర్వాహకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ముగ్గుల పోటీలను ఆయన సందర్శించి, మహిళల ప్రతిభను ప్రశంసిస్తూ వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, రెండో, మూడో బహుమతులను సీఐ గట్ల మహేందర్ రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు రామరాజు యాకన్న, శంకర్ మేస్త్రి, గొర్రె రవి, లాలయ్య, నాగరాజు, మహేందర్, సంజీవ, శంకర్, నాగరాజు, కృష్ణ తదితరులు ఉమ్మడిగా మాట్లాడుతూ, 20వ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని తెలుపుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసేలా చేయడమే కాకుండా, సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని వారు తెలిపారు.ఈ ముగ్గుల పోటీ కార్యక్రమం స్థానిక ప్రజల మన్ననలు పొందుతూ విజయవంతంగా ముగిసిందని అన్నారు.

# రాజుల కొత్తపల్లి ఎస్సీ కాలనీలో సంక్రాంతి శోభకు ప్రాణం పోసిన తులసి మహద్భుత ముగ్గు

- భక్తి-సంప్రదాయం-గ్రామీణ సంస్కృతి ఒక్కటైన కళా వైభవం
- మహిళల శ్రమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సంక్రాంతి కళాఖండం







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 16:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా వేసిన మహద్భుత ముగ్గు పండుగ శోభకు అద్దం పట్టింది. సంప్రదాయ రంగులు, శుభశక్తులను ఆహ్వానించే సంకేతాలతో రూపొందిన ఈ ముగ్గు ఆకర్షణగా నిలిచి, చూసిన ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది.ముగ్గు మధ్యభాగంలో పవిత్ర దైవ చిహ్నం, చుట్టూ సూర్యుడు, పుష్పాలు, పశుసంపద, పంటల ప్రతీకలు, గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించే ఆకృతులు సంక్రాంతి పండుగ సారాంశాన్ని కళాత్మకంగా ఆవిష్కరించాయి. ప్రతి గీతలో భక్తి భావం, ప్రతి రంగులో పండుగ ఆనందం స్పష్టంగా ప్రతిఫలించేలా ఈ ముగ్గు ప్రత్యేక ఆకర్షణను సంతరించుకుంది.ఈ సందర్భంగా ముగ్గు రూపకర్త బొల్లంపల్లి తులసి మాట్లాడుతూ,“సంక్రాంతి మన పల్లె సంస్కృతి ప్రతీక. ఆ సంప్రదాయాన్ని, భక్తిని, గ్రామీణ జీవన సౌందర్యాన్ని కొత్త తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ ముగ్గును రూపొందించాం. మహిళల ఐక్యత, శ్రమ ఉంటే ఏ కళైనా ప్రాణం పోసుకుంటుంది” అని పేర్కొన్నారు.కాలనీలోని మహిళలు సమిష్టిగా పాల్గొని అపార శ్రమతో రూపొందించిన ఈ ముగ్గు కేవలం పండుగ అలంకరణగానే కాకుండా, గ్రామీణ కళా వారసత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ మహద్భుత ముగ్గు రాజుల కొత్తపల్లి ఎస్సీ కాలనీలో సంక్రాంతి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ, భక్తి--సంస్కృతి సమ్మేళనంగా చిరస్మరణీయంగా నిలిచింది.

# పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా పంచాయతీ సెక్రటరీలకు ప్రభుత్వం జీవో జారీచేయాలి: సుర్వి యాదయ్య గౌడ్



ములుగు సమ్మక్క సారక్క దగ్గర 18 వ తారీకు జరగబోయే రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో మాజీ సర్పంచుల పెండింగ్ ఇల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు,పంచాయతీరాజ్ మంత్రి సీతక్క నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ...మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు 531 కోట్ల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీలకు నిధులు 277 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం విడుదల చేస్తుందని టీవీ,పేపర్ల ద్వారా వార్తలు వచ్చినాయి కానీ పంచాయతీ అధికారులు మా మాజీ సర్పంచులకు డబ్బులు రాలేదని చెప్తున్నారు గ్రామ పంచాయతీ నిధులు వచ్చిన మీకు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పలేదు అంటున్నారు.2019 నుంచి 2024 వరకు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన కొంతమంది సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసినారు.కానీ డబ్బులకు వడ్డీలు కట్టలేక వారి కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.కొంతమంది సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు.కావున కేంద్ర ప్రభుత్వం నుంచి త్వరలో కూడా 15 వ ఫైనాన్స్ నుండి రాష్ట్రానికి 2500 కోట్లు రూపాయలు విడుదల చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి.కావున మాజీ సర్పంచుల గ్రామపంచాయతీలో వీదీ రికార్డు రికార్డులు అయినటువంటివి ఏఈ ఐజు చెక్ మేజర్ అయినవి ఉన్నాయనీ,పెండింగ్ బిల్లులు గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రటరీలకు చెల్లించే విధంగా ప్రభుత్వం జీవో జారీచేయాలని కోరుతున్నాం అన్నారు.క్యాబినెట్ లో మా మాజీ సర్పంచుల బిల్లులపై ప్రభుత్వం సష్టమైన వైఖరి తెలియజేయని యెడల,మున్సిపాలిటీ ఎలక్షన్లో లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని అబశ్రీశ్రీమాజీ సర్పంచులం ప్రచారం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి రాంపాక నాగయ్య కేశ బోయిన మల్లయ్య నెమలి సుభాష్ గౌడ్ మెడబోయిన గణేష్ నవీన్ గౌడ్ పకీర బీరప్ప అంజయ్య గౌడ్ రవి సాగర్ రవీందర్ రావు అరవింద్ రెడ్డి తదితరులు తదితరులు కోరారు

# రేగుల తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 16 :** మండలంలోని రేగుల తండా గ్రామంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది అని, ఇది నా బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఉప సర్పంచ్ గుగులోత్ సోమన్న తెలియజేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉప సర్పంచ్గా నా వంతు బాధ్యతను నిర్వహిస్తున్నాను అని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఆడపడుచులకు గౌరవ సూచికంగా అందజేస్తున్న ఈ చీరలు మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా వార్డు సభ్యులతో కలిసి కృషి చేస్తానని,ప్రతి ఇంటి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యం అని, కేవలం చీరల పంపిణీ మాత్రమే కాకుండా, మన గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ మరియు వీధి దీపాల వంటి సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. ఏ సమస్య ఉన్నా నేరుగా నన్ను సంప్రదించవచ్చు. మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంలా తీర్చిదిద్దుకుందాం అని,పండుగను పురస్కరించుకుని గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు బిక్షపతి ,ఉప అధ్యక్షుడు భూక్య మురళి ,గ్రామ జ.కా గుగులోతు వెంకన్న, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు భుక్య సరోజ మరియు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకి వినతి పత్రం




**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 16:** మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మార్వోకి వినతి పత్రంమున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టభద్రతతో కూడిన 42% శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని చిట్యాల ఎమ్మార్వో విజయ మేడం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహలింగం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని కోరారు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల మరియు మున్సిపల్ రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీలు ఈ రాష్ట్రంలో రాజకీయంగా 14% గిట్ల దాటలేదంటే రాజకీయంగా ఎంత వెనుకబడ్డారో అర్థం చేసుకోవచ్చు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-ఐ6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలకు వెళ్లాలి ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీలో చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% పీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాముంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారూ.ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది. రాజ్యంగంలోని 243-ఐ-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చెయ్యాలి.మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జిల ధర్మాసనం ప్రకారం - జనాభా లెక్కలు ఉంటే దాని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది. కనుక ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మనీల్,రాజారాం, తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 16:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సంక్రాంతి సంబరాలలో భాగంగా వందేమాతరం ఫౌండేషన్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సిహెచ్ రేవంత్ కుమార్, రెండవ బహుమతి ఎం. రిషిక, మూడవ బహుమతి జె.శ్రీజ, ప్రోత్సాహక బహుమతి కె.అన్విత్, రిత్విక్ లకు అందజేశారు. ఫౌండేషన్ లోని విద్యార్థిని విద్యార్థులకు ఆల్పాహారాన్ని అందజేశారు.పదవ తరగతి చదువుతున్న 17 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు,20 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, 30 మందికి వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూల్ గ్యాట్ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెడ్ సి చిదిరాల నవీన్,క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పి జెడ్ సి ప్రతాపని వెంకటేశ్వర్లు, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవుతాపురంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

- విజేతలుగా అంబేద్కర్ యువజన సంఘం





**తొలి అక్షరం/పెద్ద వంగర జనవరి 16:** పెద్ద వంగర మండలం అవుత పురం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లో అంబేద్కర్ యువజన సంఘం టీం విజేతగా నిలవగా, యాదవ్ సంఘం టీం రన్నరప్ గా, మూడో విజేతగా ఫ్రెండ్స్ యూత్ నిలిచారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటి విజేతకు ముత్తినేని లక్ష్మణ్ 5116/- రెండవ విజేతకు బొమ్మెర బోయిన రవళి రవి 3116/-, మూడవ విజేతకు ముత్తినేని లక్ష్మణ్ 2116/- మరియు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కమ్మగాని సుధాకర్ కు 1116/- మరియు అంబేద్కర్ యూత్ కి క్రికెట్ కిట్ మరియు బాల్స్ ని గ్రామ ఉపసర్పంచ్ గద్దల పరమేశ్వర్ అందచేయడం జరిగింది. గెలిచిన టీం లకు శాశ్వత షీల్డ్ లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణించడం అభినందనీయమని, ఇలాంటి క్రీడా పోటీలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వహకులు గద్దల అశోక్ మరియు గాదె రాజు రోహితులను అభినందించారు. గ్రామస్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ ని విజయవంతం చేశారు.

# సభా వేదికను పరిశీలించిన కూనంనేని, బాగం

**తొలి అక్షరం/ఖమ్మం జనవరి 16 :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరిగే ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో సభా స్థలిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు పరిశీలించారు. పూర్తి డిజిటల్ వేదిక కావడంతో తగు సూచనలు చేశారు. అతిథుల ప్రవేశంకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. మూడు ప్రదర్శనలు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఏకమై సభా స్థలిలోకి ప్రవేశించే మార్గాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్..

**దేశం చుట్టిన దొంగ - పలు రాష్ట్రాలలో కేసులు..**
**షాద్ నగర్ లో కూడా భారీ చోరీ..**
**తెరదించిన షాద్ నగర్ పోలీసులు..**
**నిందితుడు మహారాష్ట్ర పండరిపూర్ వాసి**
**తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ లో చోరీలు..**
**వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్**
**ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ దొంగతనానికి చెక్**



ఒక ఊరు కాదు.. ఒక రాష్ట్రం కాదు.. మొత్తం దేశాన్నే చుట్టాడు.. పలు రాష్ట్రాలలో తాళం వేసి ఉన్న ఇళ్ళనే టార్గెట్ చేశాడు.. సుమారు 300 ఇళ్లలో దొంగతనాలు చేసి రికార్డు సృష్టించాడు.. అదే తరహాలో షాద్ నగర్ ను కూడా టార్గెట్ చేసి ఇక్కడి పోలీసుల వలలో చిక్కాడు.. మహారాష్ట్ర లోని పండరీపూర్ కు చెందిన ఓ దొంగ కథకు షాద్ నగర్ పోలీసులు మొత్తానికి తెరదించారు. దొంగ ప్రవర్తన, నడిచే స్టైల్ చూసి మన పోలీసులు ఇట్టే పట్టేశారు. ఫ్యూచర్ సిటీ నూతన కమిషనరేట్ కార్యాలయ పరిధిలో భారీ దొంగతనానికి స్థానిక పోలీసులు చెక్ పెట్టడం విశేషం. షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. **దొరకని దొంగ..** మహారాష్ట్రలోని పండరీపురం ప్రాంతానికి చెందిన అశోక్ కులకర్ణి అలియాస్ సచిన్ తల్లిదండ్రులు లేని అనాథ. తన 12 ఏళ్ల వయసు నుంచి దొంగతనాలు చేస్తూ జీవితాన్ని గడుపుతున్నాడు. ఆ సమయంలో పోలీసులకు చిక్కి పోస్టల్ స్కూల్లో విద్యనుఱ అభ్యసించాడు. తరువాత కాలంలో బెల్గావ్ సెంట్రల్ జైల్లో ఏడు సంవత్సరాల జైలు శిక్షణ అనుభవించాడు. తాళాలు వేసి ఉన్న ఇండ్లే ఇతని టార్గెట్. అలా తెలంగాణతో పాటు కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కలిపి 300 కు పైగా దొంగతనాలు చేశాడు. పలుచోట్ల ఇతనిపై కేసులు నమోదయ్యాయి. ఇక్కడ మాత్రమే కాదు శంషాబాద్, మహబూబ్ నగర్లలో కూడా ఇతనిపైన కేసులు ఉన్నాయి. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి మారుతూ దొంగతనాలు చేస్తున్న ఇతను పోలీసులకు మింగుడు పడేని సరుకుగా మారాడు. అందుకే ఎన్ని దొంగతనాలు చేసినా ఎక్కడ కూడా ఇతను పట్టు పడలేదు.. ఇక వర్తమానం లోకి వస్తే.. **దొరికిపోయాడు ఇలా..** గత ఏడాది డిసెంబర్ 20వ తేదీన పట్టణంలో నివాసముండే ఉన్నాడా అశోక్ గౌడ్ ఇంటికి తాళం వేసి తమ అత్తగారి ఇంటికి వెళి 23వ తేదీ రోజున ఇంటికి తిరిగివచ్చాడు. వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టబడి ఉంది. బీరువాలో ఐదు లక్షల నగదు, బంగారం, వెండి మాయం అయ్యాయి. దీనిపై అతను పోలీసులకు ఫిర్యాదు చేయగా పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ మొదలైంది. డిఐ వెంకటేశ్వర్లు, శివారెడ్డి సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఇతను జాతీయస్థాయి దొంగని గుర్తించారు. విచారణ మొదలుపెట్టారు. చివరికి ఇతని స్వస్థలం మహారాష్ట్రలోని పండరిపూర్ అని గుర్తించారు. ఇతను ఢిల్లీలో ఉన్నట్లుగా తెలుసుకొని చాకచక్యంగా ఇతని పట్టుకున్నారు. ఇతని వద్ద బంగారు గొలుసు, రెండు చెవి కమ్మలు, మూడు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయిలో విచారణ జరిపి ఇతడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను సీఐ విజయ్ కుమార్ అభినందించారు.

# శారీరక ఆరోగ్యం మరియు క్రమశిక్షణ క్రీడాలతోనే సాధ్యం

**• ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
**• ముగిసిన ఎంపియల్ ప్రీమియర్ లీగ్ సీజన్-10 • క్రీడాకారులకు బహుమతులు అందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 16:** క్రీడలు శరీరాన్ని దృఢంగా ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయని అనేక జబ్బులను దూరం చేస్తాయని,క్రీడాకారులలో క్రమశిక్షణ నైతిక విలువలను పెంపొందించడానికి దోహదపడతాయని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎంపియల్ లీగ్ సీజన్ 10 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.విన్నర్ గా మొదల్లగుడ టీం మరియు రన్నర్ గా మజీద్ మామిడిపల్లి టీంలు నిలిచాయి.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ మోత్కూరి హనుమంత్ రెడ్డి,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మామిడిపల్లి మాజీ సర్పంచ్ కవితశ్రీనివాస్,వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,సత్య సత్యనారాయణ,వెంకటేశ్వర్ రెడ్డి సంగయ్య గౌడ్,వార్డు మెంబెర్స్ సమీరాఆశ్రఫ్, ప్రభు,ఆలూరి శ్రీపాల్ రెడ్డి,శ్రీకాంత్,ఉషామహేశ్వర్ రెడ్డి,ప్రభాకర్,అనితఅశోక్,మమత కిరణ్ గౌడ్,మరియు గ్రామ పెద్దలు,ఆర్గనైసర్స్,యువ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన ముఠా అరెస్ట్

**15 మంది నిందితులు అరెస్టు, మరో 9 మంది పరారీ.**



**తొలి అక్షరం/జనగాం జిల్లా జనవరి 16 :** రాష్ట్రంలో సంచలం సృష్టించిన జనగామ, యాదాద్రి జిల్లాల్లో ధరణి, భూభారతీ రిజిస్ట్రేషన్లలో 3.90కోట్ల రూపాయల కుంభకోణంలో ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన మొత్తం ముఠాలోని 15 మందిని జనగామ పోలీసులు అరెస్టు చేయగా, మరో తొమ్మిది మంది ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నవి 63.19 లక్షల నగదు, బ్యాంక్లో 1లక్ష రూపాయలు, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.**పోలీసులు అరెస్టు చేసిన వారిలో...**1.పసునూరి బసవ రాజు, వయసు: 32 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 2. జెల్లాపాండ, వయసు: 46 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 3.మహేశ్వరం గణేష్ కుమార్, వయసు: 39 సంవత్సరాలుఇయాదాద్రి జిల్లా. 4 .ఈగజులపాటి శ్రీనాథ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ. 5. యెనగంధుల వెంకటేష్, జనగామ. 6.కోదురి శ్రావణ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ. 7. కొలిపాక సతీష్ కుమార్ వయసు: 36 సంవత్సరాలు, కొడకండ్ల (ఎం), జనగామ. 8.తడూరి రంజిత్ కుమార్ వయసు 39 సంవత్సరాలు, నర్మెట్ట, జనగామ. 9. దుంపల కిషన్ రెడ్డి, వయసు: 29 సంవత్సరాలు, ఆత్మకూర్ (ఎం), యాదాద్రి జిల్లా.. 10. దశరథ మేఘావత్ వయసు: 28 సంవత్సరాలుతురుపల్లి. 11. నారా భాను ప్రసాద్, వయసు: 30 సంవత్సరాలు, యాదగిరిగుట్ట, 12.గొపగాను శ్రీనాథ్, వయసు: 32 సంవత్సరాలు, శివ కుమార్, వయస్సు 33, అమంగల్, నల్లగొండ. 13. అలేటి నాగరాజు, వయస్సు 32, యాదాద్రి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో అన్లైన్ సర్వీస్ నిర్వహించేవారు ఇందులో నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను అన్లైన్ సెంటర్లతో పరిచయం చేసుకోని చెల్లించాల్సిన మొత్తాన్ని ఏన్ఆర్ఐ ఖాతా పే చేస్తానని చెప్పి రైతుల నుండి మొత్తం డబ్బులను మీసేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించి అట్టి వసూలు చేసిన డబ్బు నుండి అన్లైన్ సర్వీస్ వ్యక్తులకు మరియు మధ్యవర్తులకు కమిషన్ చొప్పున డబ్బు అందజేస్తూ ఇ చాలాన్ని ప్రధాన నిందితుడుకి పంపిచేవాడు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు అట్టి ధరణీ/భూభారతీ వెబ్సైట్లో ఇన్ స్పెక్ట్ " ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చాలన్ రుసుము తగ్గించేవాడు. అనంతరం అట్టి ఛలాన్ ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు. ఇదే క్రమంలో నిందితులు మొబైల్ అప్లికేషన్ను ఉపయోగించి నిందితులు ప్రభుత్వానికి చెల్లించిన రుసుము కు సంబంధించి వెబ్సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసి అనంతరం మార్పు చేసిన రుసుమును మాత్రమే ప్రభుత్వానికి చెల్లించిన నకిలీ చలాన్లను స్థానిక యంఆర్ఓ/ రిజిస్ట్రేషన్ కార్యాలయములో మధ్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసాలకు పాల్పడేవారు. ఈ విధంగా ప్రధాన నిందితులు ఇద్దరు సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడి జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మధ్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూభారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్ సైట్లో నమోదు చేసేవారు. ఇందుగాను ప్రధాన నిందితులు మిగితా వారికి పది శాతం నుండి 30శాతం వరకు కమిషన్ చెల్లించేవారు. ఈ కేసుకు సంబంధించి జనగామ, యాద్రాద్రి జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబందించిన లావా దేవిల్లో నిందితులు మోసాలకు పాల్పడ్డారు. అలాగే ఈ రెండు జిల్లాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి 22 కేసులు నమోదు కాబడ్డాయి. ఇందులో జనగామ జిల్లాలో 7కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ ముఠా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్. జనగామ సిఐ సత్యనారయణరెడ్డి, రఘునాథ్ పల్లి సిఐ శ్రీనివాస్ రెడ్డితో ఇతర ఎస్ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కేంద్రం అవలంబించే కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు నిరసించండి



**• వ్య.కా.స, సీఐటీయూ, రైతు సంఘం జిల్లా వ్యాప్త కార్మిక, కర్షక యాత్ర**

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 16:** కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతు,వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని వ్య.కా.స, రైతు సంఘం, సిఐటియు జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ్మా, మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం, పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్,విబిజి రాంజి,చట్ట, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక కర్షక యాత్ర శు క్రవారం మండల కేంద్రానికి చేరుకోగ స్థానిక సుభాష్ కేంద్రంలో జరిగిన సభలో మాట్లాడుతూ గత 11 సం।।ఎ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఓవైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే పాలనలో కార్పోరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల రాయితీ ఇచ్చింది చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నది అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, వి బి జి రామ్ జి చట్టం , బీమా రంగంలో వంద శాతం విదేశీ పెట్టుబడులు అనుమతి ఇస్తూ ప్రజలపై పెనుబారం మోపుతున్నది కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు,రైతులు,వ్యవసాయ కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వ్య.కా.స. జిల్లా ఉపాధ్యాక్షులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి , సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు గొరిగె సోములు, జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయ్ భాస్కర్, బోయిన ఆనంద్, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము,ఎన్.పి.ఆర్.డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వంగాల మారయ్య ప్రజానాట్యమండల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, నరసింహ, బల్గురి అంజయ్య, బామండ్లపల్లి బాలరాజు,అప్పం సురేందర్, నాగాటి ఉపేందర్, మునుకుంట్ల లెనిన్,శ్రవణ్ కుమార్, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాటించాలి



**• ప్రమాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 16:** ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు బాధ్యతయుతముగా పాటించాలని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్, రవాణా శాఖ సంయుక్త, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్, ల పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ నిబంధన పై ప్రతి ఒక్కరిలో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఆయన అన్నారు.అందులో భాగంగానే శుక్రవారం జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ ప్రాంగణంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. క్షేమం ఒకటే కాదు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ పక్కాగా పాటిస్తూ ఎదుటి వారికి కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మనము మన కుటుంబం పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై వివరించాలని సూచించారు. ఉద్యోగానికి లేదా ఇతర ప్రయాణాలు చేసే ముందు వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, కలెక్టరేట్లో అన్ని విభాగాల శాఖ అధికారులు వారి వారి క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ప్రత్యేక సర్కులర్ జారీ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ,నో పార్కింగ్ జోన్ లో వాహనాలు పార్కింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ,రోడ్డు భద్రత సింబల్స్ నిషితంగా పరిశీలించి వాహనం నడపాలని, అతివేగంతో ప్రయాణం చేయకూడదని, పాదచారులు రోడ్డు దాటే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియన్న, డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్, మందుల శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సంతోష్, తదితరులు మాట్లాడారు. అనంతరం క్షేమంగా చేరుకోండి... క్షేమంగా జీవించండి... అనే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్, ప్రశాంత్, కలెక్టరేట్ సిబ్బంది ఏ.రవీందర్, నరేష్ రెడ్డి, ప్రదీప్, పాల్గొన్నారు.



# సీఎం ఆశయ సాధనకు కృషి...

**యువత చైతన్యంకు ఖోఖో పోటీలు**

**ఐదేళ్ళలో తెలంగాణ ఖోఖో నంబర్ వన్..: జంగా రాఘవరెడ్డి**

**ఘనంగా ముగిసిన జాతీయ ఖోఖో పోటీలు**

యువత మత్తు పానియాలకు బానిసలు కాకుండా,డ్రగ్స్ కు దూరం సంకల్పించిన ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా జాతీయస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు.ఈ మేరకు కాజీపేట రైల్వే స్టేడియంలో గురువారం జరిగిన 58వ జాతీయస్థాయి సీనియర్స్ ఖోఖో పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువతను క్రీడల పట్ల ఆకర్షితుల్ని చేస్తూ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఎం ప్రత్యేక చొరవ తీసుకొని ఉనికిచర్లలో క్రికెట్ స్టేడియానికి 20 ఎకరాల స్థలం,జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేయడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ దేశంలో గతంలో ఎన్నడు నిర్వహించిన విధంగా అట్టహాసంగా ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. దేశ నలుమూలల నుండి 1500 మంది క్రీడాకారులు 500 మంది టెక్నికల్ అఫీషియల్స్,తదితరులు పాల్గొన్నారు తెలిపారు.అబశ్రీశ్రీఈ పోటీల విజయవంత నిర్వహణకు గత మూడు నెలలుగా జిల్లా,రాష్ట్ర అసోసియేషన్ల బాధ్యులు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.పోటీల నిర్వహణకు స్టేడియాన్ని కేటాయించిన దక్షిణ మధ్య రైల్వే జీఎంకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనుభవ రాహిత్యంతో తెలంగాణ జట్లు రాణించలేకపోయాయని వచ్చే ఐదేళ్లలో దేశంలోనే మన రాష్ట్రం నంబర్ వన్ గా నిలిపేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఖోఖో అభివృద్ధికి ఖోఖో ఫెడరేషన్ మరిన్ని అవకాశాలు వచ్చి ప్రోత్సహించాలన్నారు. ప్రజా ప్రతినిధులు పదవిలో ఉండడమే ప్రధానం కాదని, యువత ప్రోత్సాహానికి సహకరించని, క్రీడల పట్ల వ్యతిరేక భావన ఉండే ప్రజాప్రతినిధులను ప్రజలు ఉపేక్షిస్తారన్నారు.మరో అతిథి ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు భంవార్ సింగ్ పలాడ మాట్లాడుతూ...జాతీయస్థాయి ఖోఖో పోటీలు వైభవంగా నిర్వహించిన జంగా రాఘవరెడ్డిని ఫెడరేషన్ తరఫున అభినందిస్తూ,భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ వేదిక కావాలని ఆకాంక్షించారు.ప్రజా ప్రతినిధులు క్రీడల్లో భాగస్వాములైతే క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందనేందుకు నిదర్శనం ఈ జాతీయ స్థాయి పోటీల నిర్వహణని,జంగా రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ప్రపంచవ్యాప్తంగా ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందుతోందని,విశ్వ క్రీడల్లో భారతీయులు విజయం సాధించాలనేదే ప్రధాని మోడీ ఆకాంక్ష అన్నారు.భారత ఖోఖో జట్టు కెప్టెన్ ప్రతీక్ వైకర్ మాట్లాడుతూ..అంతర్జాతీయ పోటీల తరహా ఘనంగా ఈ జాతీయస్థాయి పోటీలు నిర్వహించినట్లు చెప్పారు.పోటీల వేదిక భోజన వసతి సమీపంలో ఉండడం చక్కటి సౌకర్యాల ఫలితంగా ఆటగాళ్లు మెరుగైన ప్రతిభ కనబరిచేందుకు అవకాశం కలిగిందన్నారు.అనంతరం ఈ చాంపియన్ షిప్ లో వరుస స్థానాల్లో నిలిచిన పురుషుల్లో రైల్వేస్,మహారాష్ట్ర, కొల్హాపూర్,ఒడిషా మహిళల్లో మహారాష్ట్ర, రైల్వేస్, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా,ఢిల్లీ రాష్ట్రాల జట్లకు ట్రోఫీలతో పాటు మెడల్స్ ప్రధానం చేసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ పోటీలో












అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులను అందజేశారు. వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ఖోఖో అసోసియేషన్ ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, టెక్నికల్ అఫీషియల్స్ కు, పోటీల విజయవంత నిర్వహణలో పాల్గొన్నవారికి జ్ఞాపికలను అందజేశారు.అంగరంగ వైభవంగా పోటీలు నిర్వహించిన జంగా రాఘవరెడ్డిని తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల ఖోఖో అసోసియేషన్ బాధ్యులు ఘనంగా సన్మానించారు.అంతకుముందు మహారాష్ట్ర,ఒడిశా మహిళా జట్ల మధ్య, రైల్వేస్ ,మహారాష్ట్ర పురుషుల జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం తో పాటు జాతీయ గేయాన్ని ఆలపించడం ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి టాస్ వేసి ఫైనల్ మ్యాచ్లను ప్రారంభించారు.అతిథులు పతంగులను ఎగరవేసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ బాధ్యులు సాంప్రదాయ ధోవతులతో వేడుకల్లో పాల్గొనడం పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఉప్ కార్ సింగ్, ఫెడరేషన్ టోర్నమెంట్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఎమ్.ఎస్.త్యాగి, ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి, తెలంగాణ, వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ల ప్రధాన కార్యదర్శులు నాతి కృష్ణమూర్తి, తోట శ్యాంప్రసాద్,తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్,టెక్నికల్ అఫీషియల్స్ రాజారపు రమేష్,సురేంద్ర విశ్వకర్మ,కుసుమ సదానందం,ఎన్ఐటి ప్రొఫెసర్ డా. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక ఆకర్షణగా భారత ఆటగాళ్లు....కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య జరిగిన ఫైనల్ పోటీల సందర్భంగా ఇటీవల వరల్డ్ కప్ లో పాల్గొన్న భారత ఖోఖో క్రీడాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ప్రత్యేకించి ప్రియాంక ఇంగ్లే,రాంజీ కశ్యప్,ప్రతీక్ వైకర్ లతో ఆటోగ్రాఫ్లతోపాటు ఫోటోలు దిగేందుకు ప్రేక్షకులు పోటీపడ్డారు. తమ అభిమాన ఆటగాళ్లను కేరింతల నడుమ ప్రోత్సహించారు.అనూహ్యంగా ఓటమి చెందిన ఒడిషా క్రీడాకారిణీలు కంటతడి పెట్టారు.వారిని జేపీసీ నేత లక్ష్మీనారాయణ సహా పలువురు ఓదార్చారు. క్రీడకు సంబంధించి నిబంధనలు వివరించడంతోపాటు ఆటగాళ్లను పరిచయం చేస్తూ కొనసాగించిన రాజారపు రమేష్ కామెంట్రీ సర్వత్రా ఆకట్టుకుంది.

---

# కొండ ఫ్యామిలీ గౌడ్స్ వారి సహకారంతో ముగ్గుల పోటీలు

**● వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 16:** సంస్కృతి సంప్రదాయాలు మరుగున పడి పోవద్దనే ఉద్దేశ్యంతోనే వెంకటాపురం గ్రామంలో కొండ ఫ్యామిలీ (గౌడ్స్) వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు కొండ గోపయ్య, కొండ వెంకటయ్య, కొండ మల్లయ్య, కొండ నారాయణ నాలుగురు అన్నదమ్ముల జ్ఞాపకార్థంగా వారి కుమారులు కొండ బిక్షం గౌడ్ ,కొండ సుధాకర్ గౌడ్ ,కొండ శ్రీను గౌడ్, కొండ ఎల్లగౌడ్, కొండ మహేందర్ ,కొండ యాకన్న గౌడ్.దాతల సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామంలో వెంకటాపురం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో 48 మంది మహిళలు పాల్గొన్నారు. గుండాల లావణ్య, గాదగాని అవంతిక, సవంతిక, భానోత్ స్వాతి, నలమాస భవ్య 4గురి మహిళలకు నగదు బహుమతులు కొండ యాకన్న , అనిల్, సందీప్ వారి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలిపారు.ఉత్సాహ భరిత వాతావరణంలో ముగ్గుల పోటీలు జరిగాయని ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించిందని మహిళలు వేసిన రంగవల్లులు చూపరులను విపరీతంగా ఆకట్టుకున్నా యన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను అందరం భవిష్యత్ తరాలకు తెలియజేయలని కోరుతూ మరియు దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.మునుముందు కూడా వెంకటాపురం సేవా ట్రస్ట్ ద్వారా దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం రాజేందర్ గౌడ్, భానోత్ వీరన్న, గుండాల వెంకటనర్సు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి కళా వైభవం మధులిక ముగ్గుతో వెల్లివిరిసిన గ్రామీణ సంస్కృతి

**● పండుగ ఉత్సాహాన్ని రంగుల్లో నింపిన యువ కళాకారిణి**

**● సంప్రదాయం, సృజనాత్మకత కలబోసిన అపూర్వ కళాఖండం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 16:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వకర్మ ముద్దుబిడ్డ చిలుముల రాంప్రసాద్ కూతురు మధులిక వేసిన ముగ్గు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామీణ జీవనశైలి, పండుగ సంస్కృతిని అద్భుతంగా ప్రతిబింబించేలా ఈ ముగ్గు రూపుదిద్దుకుంది.పొంగలి కుండ, ఆవు, చెరకు మొక్కలు, సూర్యుడి కిరణాలతో పాటు సంప్రదాయ వస్త్రధారణలో మహిళ చిత్రణను రంగుల సమన్వయంతో మధులిక అత్యంత నైపుణ్యంతో చిత్రించింది. ప్రతి గీతలోనూ శ్రమ కనిపిస్తూ, ప్రతి రంగులోనూ సంక్రాంతి ఆనందం పరవళ్లు తొక్కుతోంది.ఈ ముగ్గు వ్యవసాయానికి సంక్రాంతి పండుగకు ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పడమే కాకుండా, మహిళల సృజనాత్మక శక్తికి ప్రతీకగా నిలిచింది.




# గ్రామీణ క్రీడాకారుల్లో ఉత్తమ ప్రతిభ ఉంటుంది: బీఆర్ఎస్ నేత మురళీకృష్ణ యాదవ్

**● పెద్ద ఎల్కిచర్ల, ముష్టిపల్లి గ్రామాలలో క్రీడాకారులకు బహుమతులు అందజేసిన మురళీకృష్ణ యాదవ్ ● క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 16:** గ్రామీణ క్రీడాకారుల్లో ఉత్తమ ప్రతిభ ఉంటుందని బీఆర్ఎస్ నేత వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలం పెద్ద ఎలికిచర్ల, ముష్టిపల్లి గ్రామాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు బహుమతులు అందజేసిన అనంతరం మాట్లాడారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయని, క్రీడల పోటీలతో ప్రజల మధ్య ఐక్యత, స్నేహ బంధాలు బలోపేతం అవుతాయని చెప్పారు. పర్వదినం వేల గ్రామీణ ప్రాంతాలలో ఆటల పోటీలు నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువత ముఖ్యంగా చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు తమకిష్టమైన క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం అందజేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు హఫీజ్, మాజీ జడ్పీటీసీ స్వరూప రాములు, సర్పంచులు అక్రమ్, జంగయ్య, సోని శేఖర్, దేవి రాంచరణ్, మాజీ సర్పంచులు రాజు నాయక్, గౌస్, నాయకులు వెంకటేష్, ధీమ గణేష్, కన్న జంగయ్య, బాలరాజు, కిషన్ నాయక్, రమేష్, సలీం, రమేష్, వెంకన్న, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపుపై సంబరాలు...




**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి16:** మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన నేపథ్యంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్యాలయం ఎదుట శుక్రవారం రాత్రి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు టపాసులు కాల్చి, బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మొన్న జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ 5గురు ఎమ్మెల్యేలను సీమాంచల్ ప్రాంతంలో గెలుచుకుందని, నేటి ఫలితాలలో మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో వందలాది కార్పొరేటర్ లను, కౌన్సిలర్లను గెలుచుకుందని, ఇదే ఊపును కొనసాగిస్తూ, రేపటి రోజున తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని చెప్పారు ఎంఐఎం పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఏరాజకీయ పార్టీతో పొత్తు ఉండదన్నారు. సొంతంగా కరీంనగర్ పట్టణంలో పోటీ చేసి అత్యధిక కార్పొరేటర్ గెలుచుకొని మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. ముస్లింల, దళితుల, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఎంఐఎం పార్టీ కరీంనగర్లో గడచిన ఆరు సంవత్సరాలుగా విశేషమైన సేవలను, దారుస్సలాం వేదికగా అందిస్తుందన్నారు. ఒకే ఒక్క అవకాశాన్ని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో




దళిత, బహుజన, బడుగులు, మైనారిటీలు అందరూ ఏకమై ఎంఐఎం పార్టీని అత్యధిక కార్పోరేటర్లను గెలిపిస్తే, కరీంనగర్ పట్టణాన్ని దేశంలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామన్నారు. కరీంనగర్ నగర వాసులకు అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి వంటి అన్ని పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చారు. ఈఒక్కసారి ఎంఐఎం పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని నగర ప్రజలకు వినబరపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మీద అబ్బాస్ సమీ, ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, ఖమరుద్దీన్, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, అలిబాబా, మొహసిన్ మోయుద్దీన్, అరిఫ్ అహ్మద్, సాజిద్, మజారోద్దీన్, సాజిద్ మజీద్, సమీ, జమ్మూ, అబ్దుల్లా అసిమ్ తదితరులు పాల్గొన్నారు.